తీన్మార్
తెలుగు దినపత్రిక

# ప్రాణాంతక ప్రమాదాలు

ప్రాణాధార మందులు తయారుచేసే ఫార్మా పరిశ్రమలు అక్కడ పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను తోడేసే మృత్యుకుహరాలుగా మారడం దారుణం. యాజమాన్యాల తప్పిదాలు, డెవలపర్‌గా ఉన్న సంస్థ నిర్లక్ష్యం, తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన పలు విభాగాల అధికార యంత్రాంగం వైఫల్యం... వెరసి విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ లారస్ ల్యాబ్స్‌లో తాజా ప్రమాదం నలుగురిని బలిగొనడం, మరొకరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండటం బాధాకరం. ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే... మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించడం, గంభీర ఉపన్యాసాలు చెప్పి చేతులు దులుపుకోవడం ఆయా కంపెనీల యాజమాన్యాలకు, ఉన్నతాధికారులకు, పాలకులకు పరిపాటిగా మారిపోయింది. ఈ ఏడాదిలోనే ఈ ఫార్మాసిటీలో పది ప్రమాదాలు జరిగాయంటేనే నిర్లక్ష్యం ఏ మేరకు మేటలు వేసిందో అర్థం చేసుకోవచ్చు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్‌లో మూడు వేల ఎకరాల్లో ఉన్న ఫార్మా పరిశ్రమల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. పెద్దపెద్ద కొలిమిలతో పనిచేసే పరిశ్రమలకు కూడా... సొంతంగా ఒక్క అగ్ని మాపక వాహనం కూడా లేదంటే భద్రతపై వాటి నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమల్లో భారీ ప్రమాదాలను గుర్తు చేసుకుంటేనే మానవ ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో కళ్లకు కడుతుంది. రెండేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుంచి విషవాయువులు లీకై పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది మరణించగా, వందలాదిమంది ఆసుపత్రి పాలైన ఘటనను తలచుకుంటేనే కలవరం కలుగుతుంది. పరవాడ ఫార్మాసిటీ లోనే అజిక బయోఫోర్‌లో ఐదేళ్ల క్రితం నాటి ప్రమాదంలో ఐదుగురు, సాయినార్ ఫార్మాలో గత ఏడాది మరో ఘటనలో ముగ్గురు బలయ్యారు. సీడ్స్ దుస్తుల పరిశ్రమలో విషవాయువులు లీకై 200 మంది మహిళలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పటివరకూ పరవాడ ఫార్మాసిటీ లోని ఔషధ పరిశ్రమల్లో జరిగిన 70 ప్రమాదాల్లో 49 మంది ప్రాణాలు కోల్పోగా, 93 మంది క్షతగాత్రులయ్యారు. ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు సైతం ఈ ప్రమాదాల పట్ల, లీకవుతున్న విషవాయువులు, వ్యర్థజలాల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగులుసైతం విషవాయువులను పీల్చి అనేక జబ్బులకు గురవుతున్నారు.పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే... ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. పరిశ్రమల్లో భారీ ప్రమాదాలను గుర్తు చేసుకుంటేనే మానవ ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో కళ్లకు కడుతుంది. రెండేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుంచి విషవాయువులు లీకై పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది మరణించగా, వందలాదిమంది ఆసుపత్రి పాలైన ఘటనను తలచుకుంటేనే కలవరం కలుగుతుంది. పరవాడ ఫార్మాసిటీ లోనే అజిక బయోఫోర్‌లో ఐదేళ్ల క్రితం నాటి ప్రమాదంలో ఐదుగురు, సాయినార్ ఫార్మాలో గత ఏడాది మరో ఘటనలో ముగ్గురు బలయ్యారు. సీడ్స్ దుస్తుల పరిశ్రమలో విషవాయువులు లీకై 200 మంది మహిళలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పటివరకూ పరవాడ ఫార్మాసిటీ లోని ఔషధ పరిశ్రమల్లో జరిగిన 70 ప్రమాదాల్లో 49 మంది ప్రాణాలు కోల్పోగా, 93 మంది క్షతగాత్రులయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపు నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విషవాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం... లాంటి చర్యలను డెవలపర్‌గా ఉన్న సంస్థ చేపట్టాలి. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ రసాయనాలను కొంతమేర శుద్ధి చేయకుండానే సమీపంలోని చెరువుల్లోకి, సముద్రంలోకి విడిచిపెట్టడం వల్ల భూగర్భజలాలు విషతుల్యమవుతున్నాయని, అర్ధరాత్రి సమయంలో విషవాయువులను విడిచిపెడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఇప్పటికైనా... ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను కాపాడటం... పరిసర ప్రాంతాల వారికి సైతం కాలుష్యం నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలను పరిశ్రమల యాజమాన్యాలు, సెజ్ డెవలపర్ సంస్థ చేపట్టాలి. చట్టబద్ధంగా, అన్ని ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ప్రభుత్వ అధికారులు తనిఖీ చేసి పర్యవేక్షించాలి. కార్మికుల ప్రాణాలకు, ప్రజల జీవనానికి అవసరమైన పర్యావరణాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

# మీ ఇంట్లో మనిషి ఎమ్మెల్యే కందాళ


- అసెంబ్లీ వాకిలి దాటించండి..
- ఇలాంటి నాయకుడిని నేనెప్పుడూ చూడలేదు..
- నియోజకవర్గ దళితులందరికీ దళితబంధు ఇస్తాం..
- సీతరామా ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లను పాలేరు తెస్తాం..







పాలేరు, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ఇంటి మనుషులతో, సొంత మనుషులతో ఎలా మాట్లాడుతారో,ఇంత చనువు, ఇంత చొరవగా మాట్లాడే ఎమ్మెల్యేనీ నేనెప్పుడూ చూడలేదు. అందరి దగ్గర తన నంబర్ ఉందా అడిగాడు అంటే అయన మీకు ఎంత దగ్గరగా ఉన్నాడో అర్థం అయింది. అలాంటి వ్యక్తిని పాలేరు ప్రజలు గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జిళ్ళచెరువు గ్రామంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా వచ్చారు. తొలుత సీఎం కెసిఆర్ కు ఎమ్మెల్యే కందాళ ఎదురు వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న దళితులకు దళిత బందు ఇవ్వాలని సీఎం కెసిఆర్ ను కోరారు. అలాగే పాలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని, అలాగే నియోజకవర్గంలో కొత్తగా రెండు మండలాలు ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉన్నాను నిరంతరం మీకోసమే కష్ట పడ్డాను, మిలో ఒకడిగా గుర్తించి కుల, మత అనే తేడా లేకుండా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం సీఎం కెసిఆర్ సభకు వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఇంత ఎండలో కూడా వేలాదిగా తరలి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 24 ఇళ్ళ క్రితం ఈ జెండాను ఎత్తుకున్న అప్పుడు ఈ బక్క పలుచని వాడు కెసిఆర్ తో ఏమైతది అన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనే దీక్ష ప్రారంభం చేస్తుంటే కాంగ్రెస్ పాలకులు అక్రమంగా అరెస్ట్ చేసి ఇదే ఖమ్మం జిల్లా సబ్ జైల్ కి తరలించారు. ఈ జిల్లాతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఇక గతంలో పాలేరులో కరువు తాండవించింది. 40 సంవత్సరాలు కరువు కాటకల్లో ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని భక్త రామదాసు ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు పారించి సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ దే అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నాం. ఇప్పుడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని చెరువులు నిండు కుండలా కనిపిస్తున్నాయని అన్నారు. ఇవేమీ పట్టని కొంత మంది నాయకులు నరం లేని నాలుకతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. అలాంటి వారిని గెలిపించిన ప్రజలకు న్యాయం జరగదని, ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని పిలుపిచ్చారు. పాలేరు ప్రజలు చైతన్యవంతులు, చైతన్యం ఉన్న ప్రాంతం నీతి, నిజాయితీ తో ఉండే కందాళ ఉపేందర్ రెడ్డి లాంటి నాయకుడిని గెలిపించాలని కోరారు. అంతే కానీ పార్టీలు మారే,మాటలు మార్చే వారికి, డబ్బు కట్టలతో రాజకీయం చేయాలనుకునే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బీ ఆర్ ఎస్ అధికారంలోకి వస్తె ఆసరా ఫెన్షన్ రూ.3000/- రూపాయల నుండి రూ.5000/- రూపాయల వరకు ప్రతి ఏటా పెంచుతూ పోతామని అన్నారు. కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు, రైతు బందు, దళిత బందు వంటి పథకాలకు మనమే రోల్ మోడల్ అన్నారు. ఈ దేశంలో రైతుబందు పేరుతో రైతులకు పెట్టుబడి కింద 4000 ఇచ్చినం, తరువాత దానిని 8 వేలకు పెంచాము. దానిని కూడా 12 వేలకు పెంచనున్నట్లు ప్రకటించారు. ఒకప్పుడు రైతులు అప్పులపాలై ఆస్తులు అమ్ముకున్నారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతు కోసం రైతు బందు, రైతు చనిపోతే రైతు బీమా అందించి రైతుకు అండగా నిలిచిన విషయం గుర్తు చేశారు. రైతు బందు పథకాన్ని స్వామినాథన్, యుఎన్ఓ ప్రశంసించిన పథకం రైతుబంధు అని అన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే అన్నారు. సీత రామా ప్రాజెక్ట్ పూర్తి అయితే పాలేరుకు గోదావరి జలాలు వస్తాయని, మాయ మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మకుండా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు.

**తుమ్మలకు, పొంగులేటికి కౌంటర్ ఇచ్చిన కెసిఆర్**

ఎన్నికలో ఓడిపోయి ఇంట్లో ఒక మూలన కూర్చున్న తుమ్మలను ఎమ్మెల్సీ చేసి, మంత్రిని చేసిన ఆ తరువాత ఎమ్మెల్యే నీ చేసిన, ఐదు ఐదు సంవత్సరాలు జిల్లాని చేతులు పెట్టి ఏక చత్రాధిపత్యం ఇస్తే తను కూడా ఓడిపోయి జిల్లాలో గుండు సున్నా చేశారని అన్నారు. ఇంకొక ఆయన డబ్బులు చేతిలో పట్టుకొని ఎలాగైనా గెలవాలని పాలేరులో తిరుగుతున్నాడని అలాంటి వ్యక్తులు గెలిచిన ఒరిగేదేం లేదని అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రామ్ రామ్, దళిత బందుకు జై భీమ్ పలుకుతారని అన్నారు.

**నియోజకవర్గం మొత్తం దళిత బందు ఇస్తాం..**

మీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సీఎం కెసిఆర్ దృష్టికి దళిత బందు కు గురించి వివరించగా సీఎం కెసిఆర్ దళిత బందుపై హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత పాలేరు నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బందు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, జడ్పీటిసి ఇంటూరి బేబీ, మండలాల అధ్యక్షులు,ఎంపీటీసీలు,సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పీ

- నకిరేకల్ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని









నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రం, మరియు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా భాగంగా బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో గడపగడపకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి అనే నినాదంతో ఇంటింటా తిరిగి ఏనుగు గుర్తు, బీఎస్పీ మేనిఫెస్టోను బహుజన సిద్ధాంతాన్ని తెలియజేస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్ వేసి చూసారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి లేదు, ఈ సారి బిఎస్పి కి ఓట్ వేసి ఏనుగు గుర్తును అసెంబ్లీ కి పంపిస్తే అభివృద్ధి అంటే ఎట్లా ఉంటాదో చూపిస్తా అని అన్నారు. ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓట్ వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మహిళా కన్వీనర్ మర్రి శోభ, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, గ్యార శేఖర్, సైదులు, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ల తోటి వరి చేనుకు నీళ్లు పోస్తున్న రైతు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండలం, బండలేమూర్ గ్రామంలో పాతులోత్ లాలు అనే రైతు వర్షాలు లేక, బోర్లలో నీళ్లు లేక,బావిలు అంత ఎండిపోయి ఉన్న పరిస్థితులలో ట్యాంకర్లతోటి తన వరి చేనులో నీళ్లు పోస్తున్నాడు. అలాగే గ్రామంలో వరి చేను వేసిన రైతులు కళ్ళలో నుంచి కన్నీరు కారుస్తున్నారు. వానలు రాక బోర్లలో నీళ్లు లేక చేనులన్నీ ఎండిపోతున్నాయి. అది చూసి రైతన్న గుండె తరుక్కుపోతుంది. వేసిన పెట్టుబడి రాక చేనులన్నీ ఎండిపోయి రైతన్నలకు కన్నీరు మిగులుతుంది. గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రైతులతోటి మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేసారు. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వర్షం పడనప్పుడు మేఘ మధనం అనే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందని, దాంతోటి వర్షాలు కూడా బాగా కురవడం జరిగిందని అన్నారు. అలాంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా చేపట్టాలని గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు రైతులకు ఎప్పుడు రాలేదు అని,కనీసం ప్రభుత్వం రైతుల మీద కనికరించి వారిని ఆదుకోవాలని నష్టపరిహారంగా వారికి ఆర్థిక సహాయం కూడా చేయాలని వారు కోరారు.

# బీర్ల గెలుపు కోసం జాలలో ప్రచారం







రాజాపేట, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం శుక్రవారం మండలంలోని జాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే మేనిఫెస్టోను గడపగడప వివరించారు. బీర్లా ఐలయ్యను గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ గంధ మల్ల నరసింహులు, పారుపల్లి సత్తిరెడ్డి, కొల్లూరి శ్రవణ్ కుమార్, కోటగిరి బాలచారి, కొన్యాల రాంరెడ్డి, దావులపురం మధు, చెవిటి ప్రభాకర్, కాకర సామి, కందూరి రాజేష్, మొగిలి రాకేష్, వెంకటయ్య, బర్మా బాలరాజు, కొల్లూరి శేఖర్, దొబ్బల విజయ్, నాగ మైసయ్య, బర్మా విష్ణు, బర్మ మధు, తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై అభివృద్ధి పనులకు టెస్ట్ బోర్డ్ ఆమోదం

అన్నవరం : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ ఆమోదం లభించింది కొండపైన ట్రస్ట్ బోర్డు సమావేశపు హాలు నందు చైర్మన్ ఐ వి రోహిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవస్థానం ఈవో ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి పాలన మరియు వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకి సంబంధించిన 11 అంశాలను చైర్మన్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు.

ముఖ్యంగా వచ్చే నెలలో జరిగే భోగి మహోత్సవాలను 2.5 లక్షల వ్యయంతో అలాగే 2.84 వ్యయంతో, జనవరి రెండో తేదీన వచ్చే ముక్కోటి ఏకాదశి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అయ్యే ఖర్చును ఆమోదించారు. కొండపైన 35 సత్రం వద్ద పార్కింగ్ ఏరియాలో 18 .75 లక్షల వ్యయంతో రూపు షెడ్ నిర్మాణ పనులకు సంబంధించిన అంశాన్ని ఆమోదించారు అదేవిధంగా సత్యగిరి కొండ పైన 138 సత్రం గదుల్లో ఫర్నిచర్ చేసేందుకు అంచనాలు వేసేందుకు ఈ పెక్యూ ర్ టెండర్ అంశాన్ని ఆమోదించారు.

# ధాన్యం కొనుగోలు వేగంగా నిర్వహించాలి

**- రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలి**
**- స్పెషల్ ఆఫీసర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**







భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా నిర్వహించేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం కొనుగోళ్ల గురించి నియమించబడిన మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆయన సమావేశమై ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం వారు చేపట్టవలసి పనులపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ప్యాక్స్, ఐకెపి, వ్యవసాయ శాఖ ద్వారా మొత్తం 312 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకోసం మిల్లర్లను, రవాణా కాంట్రాక్టర్లను సిద్ధం చేయడం జరిగిందని, రైతుల నుండి 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, వసతులు ఉండేలా చూడాలని, రైతుల నుండి వెంట వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని, వారికి ఎలాంటి సమస్యలు కలుగకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం తేమ శాతం పరీక్షించాలని, రైతులకు తేమ శాతంపై అవగాహన కలిగించేలా చూడాలని, మాయిశ్చర్ రాగానే నాణ్యతా ప్రమాణాల నిబంధనల మేరకు సర్టిఫికెట్ ఇచ్చి వెంటనే కాంటా వేసేలా చర్యలు తీసుకోవాలని, ట్యాగ్ అయిన వాటిని మిల్లులకు పంపాలని, కేంద్రాల ఇన్చార్జీల ఫోన్ నెంబర్లు, ట్రాన్సుపోర్ట్ వారి ఫోన్ నెంబర్లు, ఏమిల్లుకు ఏ సెంటర్ అనే ట్యాగ్ లిస్టు స్పెషల్ ఆఫీసర్ల వద్ద ఉండాలని, మిల్లర్ల వద్ద లారీలు త్వరగా అన్లోడ్ జరిగేలా చూడాలని తెలిపారు. తరుచూ కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, కొనుగోళ్లు తక్కువ ఉన్న కేంద్రాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఒపిఎంఎస్ లో ఏరోజు కొనుగోళ్లు ఆ రోజే డాటా ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు వెంటనే డబ్బులు వారి ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి జగన్నాథరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన అధికారి యాదయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా లేబర్ ఆఫీసర్ మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగిని పై అక్రమ కేసు నమోదు చేసి వేదించడం తగదు

ఆలేరు, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ఐసీడీఎస్ లో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ వన్ అధికారి సూర్యకళ పై ఆలేరు ఎమ్మెల్యే భర్త గొంగిడి మహేందర్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి, వేధించడం తగదని ఇఫ్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్క వెంకటేష్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కో.కన్వీనర్, ఎండీ సలీంలు ఆరోపించారు. శుక్రవారం వారు ఆలేరులో విలేకరులతో మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే సునిత ప్రాధాన్యత వహిస్తున్న, ఆలేరు నియోజక వర్గ కేంద్రంలోనే మహిళా ఉద్యోగికి రక్షణ లేక పోవడం, అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం అన్నారు. బాల్య వివాహాన్ని అడ్డుకున్నందున ,కక్ష సాధింపులో భాగంగా, ఆమె పట్ల అసభ్యకరంగా వ్యవహరించడంతో పాటు, అక్రమ కేసులు నమోదు చేయడం వారి స్థాయికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ని రోజులు ఖానాపూర్ తెలంగాణలో లేదా....?

**- మీ సిద్దిపేటకు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలు ఎలా వస్తాయి**
**- మా నియోజకవర్గనికి ఎందుకు రావో చెప్పాలి**
**- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ డిమాండ్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ట్రబుల్ షూటర్ హరీష్ రావు ముందుగా ఖానాపూర్ నియోజకవర్గం గత 9 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉ ందా... లేదా...? అనేది సమాధానం చెప్పి తరువాత తమ అభ్యర్థికి ఈ సారి ఓటు వేయమని అడగాలని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం రోజున దీనికి సంబంధించిన పత్రిక ప్రకటనను రామ్ ప్రసాద్ జన్నారం లో విడుదల చేశారు. గత 9సంవత్సరాలుగా విద్యారంగాన్ని ఖానాపూర్ నియోజకవర్గంలో 1%కూడా అభివృద్ధి చెయ్యకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. మీ నియోజకవర్గం అయిన సిద్దిపేటకు ఎట్లా మెడికల్ కాలేజీ వస్తది, ఇంజినీరింగ్ కాలేజీ వస్తది, మా నియోజకవర్గ పరిధిలో కనీసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఎందుకు రావో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 9సంవత్సరలుగా మీకే నియోజకవర్గ ప్రజలు పట్టం కడితే అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు అభ్యర్థిని మర్చి అద్భుతాలు చేస్తాం అంటే ప్రజలు ఎలా నమ్మలని అన్నారు. మీకు గత 2 పర్యాయాలు నియోజకవర్గ స్థాయిలోను, మండల స్థాయిలో ఏ ఒక్క ప్రత్యేక కార్యక్రమాలు చెప్పట్టకుండా ఈరోజు మున్సిపాలిటీలు చేస్తాం, ఇండ్లు ఇస్తాం అంటే ప్రజలు ఎలా నమ్మలని అన్నారు. ముందుగా హరీష్ రావు ఎన్ని ఇండ్లు నియోజకవర్గంలో ఈ గడిచిన 9ఏండ్లలో ఇచ్చారో లెక్క ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేయకుండా ఈరోజు ఓట్లు అడగడం మీ అసమర్థతకు నిదర్శనం అని అన్నారు.

# కౌంటింగ్ సెంటర్లో ఏర్పాటు... భద్రత పరిశీలన

**- అరోరా ఇంజనీరింగ్ కాలేజ్ సందర్శించిన అధికారులు**
**-ఇబ్బందులు లేకుంటే ఎందుకు నిర్వహించాలని సూచన**









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): రాచకొండ పోలీసు జాయింట్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే తో కలిసి భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి ఎన్నికలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు భద్రతా సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవికుమార్, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, భువనగిరి ఏసిపి వెంకటరెడ్డి, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్సీ నర్సింగ్ మేనేజ్ ప్రవేశానికి నీట్

**- గవర్నమెంట్ కళాశాలలో ప్రవేశానికి ఎంసెట్ లో 50% మార్కులు ఉంటేనే అడ్మిషన్**
**- ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి**
**- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్**




ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): బిఎస్సీ నర్సింగ్ కోర్స్ చదవడానికి 2023-24 విద్యా సంవత్సరానికి విద్యార్హతలుగా మెనజ్మెంట్ కోటా సీట్ కోసం నీట్ పరీక్ష మరియు గవర్నమెంట్ కళాశాలలో కోటాను ఎంసెట్ ఉతీర్ణత పొందాలని నిర్ణయించారు. కాళోజి నారాయణరావు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్, కానీ అడ్మిషన్ నోటిఫికేషన్ లో ఎంసెట్ లో అర్హత మార్కులని 50 పర్సంటైల్ ఉ ండాలని నిర్ణయించి 63000 ర్యాంక్ వరకు విద్యార్థులకి మాత్రమే అడ్మిషన్లలో అవకాశం కల్పించారు. కాళోజి యూనివర్సిటీ. దీనివల్ల ఎంసెట్ లో అర్హత సాధించినా, యూనివర్సిటీ నిర్ణయం వాళ్ళ ఎంతోమంది విద్యార్థులకి నర్సింగ్ చదవాలని ఉన్నా అవకాశం లేకుండా పోయింది. ఎంతో మంది విద్యార్థులు 63000 కంటే ఎక్కువ ర్యాంకు వచ్చినవాళ్లు యూనివర్సిటీ కోటాలో అవకాశం లేదు. వాళ్ళ భవిష్యత్తు కోసం కనీసం ప్రైవేట్ కళాశాలలో మెనేజ్మెంట్ కోటా లో సీట్ కోసం ప్రైవేట్ కాలేజీల చుట్టూ తిరుగుతున్నారు. సీట్ కోసం అర్థిస్తున్నారు కానీ యూనివర్సిటీ అప్రూవల్ లేకుండా తీసుకోలేమని ప్రైవేట్ కాలేజీలు చెప్తున్నాయి. శుక్రవారం ప్రైవేట్ కాలేజీలలో భర్తీ కావాల్సిన సీట్లు 3257 మిగిలే ఉన్నాయి. ఇప్పటి వరకు 2 కౌన్సిలింగ్ లు అయ్యాక కూడా అన్ని సీట్స్ మిగిలి ఉన్నా, అర్హత పొంది పెద్ద ర్యాంకు వచ్చిన విద్యార్థులకి అవకాశం ఇవ్వడం లేదు, కనీసం చివరి కౌన్సెలింగ్ లో పర్సంటైల్ తో సంబంధం లేకుండా మన ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో లాగా ఎంసెట్ రాసి ఉతీర్ణత పొందిన వారికి అవకాశం ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కూడా మొదట 50 పర్సంటైల్ గా నిర్ణయించినా, తర్వాత విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ పరీక్ష రాసిన అందరికి అవకాశం ఇచ్చారు. కానీ మన తెలంగాణ లో మాత్రం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అలాగే మెనేజ్మెంట్ కోటా సీట్ కి నీట్లో అర్హత పొందడానికి 137 మార్కులు లేదా 50 పర్సంటైల్ రావాలి అంటున్నారు. మెడికల్ పీజీ సీట్స్ కే 0 పర్సంటైల్ కి అడ్మిషన్ ఇస్తున్నప్పుడు నర్సింగ్ కి మాత్రం ఈ నియమం ఎందుకు? ఎంతో మంది నర్సింగ్ చెయ్యాలని నీట్ పరీక్ష రాసి అర్హత లేదని ఈ విద్యాసంవత్సరాన్ని కోల్పోతున్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం, యూనివర్సిటీ, నర్సింగ్ కౌన్సిల్ తగు నిర్ణయం తీసుకొని విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం కోల్పోకుండా చేయాలనీ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

# ట్రాక్టర్ బోల్తా ఘటనకు బీఆర్ఎస్ పార్టీనే నైతిక బాధ్యత వహించాలి

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**- ప్రమాదంలో మృతి చెందిన అనసూర్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు**
**- బాధిత కుటుంబానికి రూ. 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్**







పాలేరు, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, నాన్ తండాలో జరిగిన ట్రాక్టర్ బోల్తా ఘటనకు బీఆర్ఎస్ పార్టీనే నైతిక బాధ్యత వహించాలని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన అనసూర్య మృతదేహాన్ని కూసుమంచిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడి ఖమ్మం లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని యువనేత పొం గులేటి హర్షరెడ్డితో కలిసి పరామర్శించారు. రక్తమోడిన శరీరాలతో, తీవ్రగాయాల బాధతో రోధిస్తున్న వారితో పాటు ఆవేదన వ్యక్తం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై పొంగులేటి శీనన్న కలత చెందారని, పలుమార్లు ఇక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని, ఖమ్మం వచ్చాక స్వయంగా ఆయనే వారిని కలిసి పరామర్శిస్తారని తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రజా ప్రతినిధులు, సీఎం స్పందించకపోవడం సరికాదని అన్నారు. అందరూ ధైర్యంగా ఉండాలని, పూర్తిగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఘటనకు బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహిస్తూ చనిపోయిన అనసూర్య కుటుంబానికి రూ. 50లక్షలు, క్షతగాత్రులు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి, జొన్నల గడ్డ రవి, తమ్మినేని నవీన్, హఫీజ్, బారి వీరభద్రం, సుధాకర్‌రెడ్డి, మంకెన వాసు, మదాసు ఉపేందర్, రామి రెడ్డి, మనోహర్, జనార్ధన్ గౌడ్, మచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**- మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్**



ఆలేరు, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎంపిటిసి టంగుటూరు ఇంచార్జ్, పిక్క శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని టంగుటూరులో ప్రజా ఆశీర్వాద సభ పై సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మంత్రిగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం



రాజాపేట, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శు క్రవారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మహిళలు యువకులు రైతులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఇన్చార్జి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడీల నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం పాండరి, ఉపాధ్యక్షుడు మేడమైన శంకర్, సెక్రెటరీ జనరల్ నాగపురి కర్ణకార్, మండల ప్రధాన కార్యదర్శి బోనాల వెంకటేష్, ధ్యాప మల్లేష్, యూత్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మన్నే బాలయ్య, తుమ్మల భూపాల్ రెడ్డి, ఆకుల శ్రీశైలం, చింతల కనకయ్య, మండల కార్యదర్శి భాను చెందర్, రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షుడు శివకుమార్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**– బిఆర్ఎస్ నాయకులు పాపకారి లక్ష్మీకాంత్ రెడ్డి**

ఆలేరు, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ఈనెల 29న ఆలేరు పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పాపకారి లక్ష్మీ కాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి వీరస్వామి గౌడ్, నాయకులు శ్రీధర్, బాల నరసయ్య, బల్లెపు శ్రీకాంత్, గంధ మల్ల



కనకరాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

**– రైతుల ద్రోహి, దళితుల ద్రోహి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్ లో



గరిడేపల్లి లో

హుజూర్ నగర్ ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశానుసారం నేరేడుచర్ల, గరిడేపల్లి పట్టణంలోని ప్రధాన కూడలిలో రైతుబంధు నిలిపివేయాలన్న ఉత్తమ్ వ్యాఖ్యలకు నిరసనగా, రైతుబంధును, దళిత బందు ను, ఆసరా పెన్షన్లు, వివిధ సంక్షేమ పథకాలు నిలిపివేయాలంటూ, ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాసినందుకు నిరసనగ ధర్నా ను మండల మరియు పట్టణ పార్టీల ఆధ్వర్యంలో (రాస్తారోకో) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల, గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మార్కెట్ మరియు సింగిల్ విండో డైరెక్టర్లువార్డు మెంబర్స్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ అభిమానులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, సోషల్, డిజిటల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి భయంతో విమర్శలు చేస్తుంది

నేరేడుచర్ల, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, సోమవారం గ్రామంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్నీ కలిసి నవంబర్ 3 తర్వాత ప్రభుత్వం అధికారంలో ఉండదు కాబట్టి రైతుబంధు గాని, దళిత బందు గాని, ఇంకా అన్ని పథకాలు కూడా నవంబర్ 2 లోపలే నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని చెప్పినారు తప్ప ఈ పథకాలను ఆపివేయమని ఎక్కడ కూడా మాట్లాడలేదు హుజూర్నగర్ నియోజకవర్గంలో శానంపూడి సైదిరెడ్డి ఓడిపోతున్నాననేటువంటి భయంతో వారి పక్కన ఉన్న అనుచరులు మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా దాన్ని తట్టుకోలేనటువంటి సైదిరెడ్డి కావాలని ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు వక్రీకరించి విష ప్రచారం చేయటం నిజంగా ఇది హేయమైన చర్య.. సిగ్గు లేకుండా అధికార పార్టీ వాళ్లు రోడ్లెక్కి ధర్నాలు చేయడం ప్రజలని మల్లొకసారి మోసం చేయడమే తప్ప మీరు చెప్పేటువంటి మాయ మాటలు వక్రీకరించి చెప్పేటువంటి విషయాలు ఏ ఒక్క రైతు గాని, ఏ ఒక్క దళితులు గాని, మీ మాటలు నమ్మేటువంటి పరిస్థితి లేదు. ఇప్పటికే దళితులు రైతులు యువకులు, మహిళలు అందరు కూడా కాంగ్రెస్ వెంట నడిచేందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి గ్రామంలో కూడా కంకణం కట్టుకొని ఉన్నారు.



వాస్తవాలను ప్రజలకు చెప్పండి మీరు చేసినటువంటి పథకాలు ఏందో ఎం అభివృద్ధి చేసారో ప్రజలందరికీ తెలుసు. ఈ నియోజకవర్గంలో మిమ్మల్ని ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటుగా అన్ని గ్రామాల ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా సిద్ధంగా ఉన్నారు. కాబట్టి మీరు ఎన్ని మాటలు చెప్పినా ఎన్ని ధర్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు సత్తార్, మామిడి శ్రీను, జయకర్ సంజీవరెడ్డి, విజయ్, వెంకటేశ్వర్లు, భుజంగరావు, జమ్మయ్య, సామేలు, మనయ, ఫకీర్ మహమ్మద్, పెండ వెంకన్న, వెంకటేశ్వర్లు, సామేలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరికలు

రాజాపేట, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎండి. బాబర్ అలీ, వరిమడ్ల శ్రీను శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని మహేందర్ రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 50,000 భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపార్టీ కార్యకర్తలు సంధిలా భాస్కర్ గౌడ్, బట్టు తిరుమలేష్, బెడిద వీరేశం, భోగ హరినాథ్, గుర్రం నరసింహులు, ఎర్ర గోగుల జస్వంత్, మొగిలి ఇస్తారి, కాకల్ల ఉపేందర్, చింతల దాస్, ఎర్ర గోకుల చంద్రయ్య, ఎర్ర గోకుల రాజు,





గొల్లెన నాగరాజు, పోసుకుండ రాములు, విష్ణు, ఎర్ర గోకుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల బీభత్సం

**– బంగారు నగలు, డబ్బులు అపహరణ**

**– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

నేరేడుచర్ల, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని నరసయ్య గూడెం పెద్ద అప్పిరెడ్డి ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నర్సయ్యగూడెం కి చెందిన పెద్ది అప్పిరెడ్డి తండ్రి రాంరెడ్డి, వయస్సు: 70 సం,, 23.10.2023 రోజున తన భార్య తో కలిసి తన ఇంటికి తాళం వేసి ఇరువురు కలిసి రామగిరి , నేరేడుచర్ల లో ఉంటున్న వారి రెండవ కూతురు అయిన యల్మల చెరువు లలిత ఇంటికి దసరా పండగ కి వెళ్ళి ఈ రోజు ఉదయం ఇంటికి తిరిగి రాగా, ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంటిలో కి వెళ్ళి చూడగా దేవుని గదిలో బట్టలు, సామగ్రి చిందర వందరగా పడి ఉన్నాయి, అందులో పర్సులో దాచిన మూడు తులాల బంగారు నెక్లెసు మరియు 20 వేల నగదు ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయినారు. ఈ





ఘటనపై నేరేడుచర్ల పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# బస్సు సర్వీస్ లను పాత సమయాలలోనే నడిపించాలి


**– సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు రాయిని గూడెంలో ధర్నా**

ములుగు, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను పాత పద్ధతి (పాత సమయం) లోనే వేరే గ్రామాలకు లింక్ పెట్టకుండా నడిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో రాయినిగూడెం బస్టాండ్ సెంటర్ లో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం ఏజెన్సీ ఏరియా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడు తు ఏజెన్సీ గ్రామాల పై ఆర్టీసీ అధికారులు ఇష్టం వచ్చినట్లు సమయాలు మార్చుతూ ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలు ఎక్కే లాచేస్తున్నారని రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గత రెండు రోజుల క్రితం ములుగు మండలం ఇంచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ని బరిగలోని పల్లి గ్రామం నుండి బండారు పల్లి మాడల్ స్కూల్ కు ఉదయం 8 గంటలకు ములుగు నుండి అంకన్నగూడెం వచ్చే సర్వీస్ ను లింక్ పెట్టడం వలన ఆ బస్సు కు రాయినిగూడెం ఆశ్రమ పాఠశాల మరియు రాయినిగూడెం పీహెచ్సీ వైద్య సిబ్బంది మరియు సర్వాపూర్ వాణి విద్యానికేతన్ పాఠశాలకు రాయినిగూడెం నుండి వచ్చే విద్యార్థులు ఈ బస్సు రాలేక పోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 8 గ్రామపంచాయతీల పరిధి 20 గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యం పొందుతూన్నారని



అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మానవతా దృక్పథంతో అలోచించి బరిగలోని పల్లి విద్యార్థులకు వేరే బస్సు ఆరెంజి చేసి అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను యధావిధిగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, ఎర్రబెల్లి దేవేందర్ రావు, కల్తీ నవీన్ స్వామి, తవిటి సమ్మయ్య, వజ్జ పాపయ్య. తవిటి పాపయ్య, తిరుపతి తిరుపతయ్య, ఆగబోయిన పాపయ్య పత్రి సాంబయ్య, లక్ష్మిపూజారి సమ్మయ్య తదితరులు 30 మంది పాల్గొన్నారు.

# కారెక్కిన వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్



వెంకటాపూర్, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలంలో వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి ములుగు జిల్లా అధికార ప్రతినిధి మరియు మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్ టీఎస్ వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి బారాస పార్టీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేస్తానని ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేయడం జరిగింది. అనంతరం గులాబీ కండువ కప్పి ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సమక్షంలో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందు నాయక్ సీనియర్ నాయకులు మల్క రమేష్ వెంకటాపూర్ సర్పంచ్ మెడబోయిన అశోక్ డిసిసిబి డైరెక్టర్ మాదుగుల రమేష్ జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు కోళ్ల వెంకన్న మండల సమన్వయ కమిటీ సభ్యులు కూరెళ్ల రామాచారి గై అశోక్ బుర్ర సమ్మయ్య భాష వేణి పోశాలు చీకుర్తి మధుయాదవ్ భాష జ్ఞానేందర్ సాద యాదగిరి చంటి భద్రయ్య పి నరసింహ రావు మూడు విరేష్ వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య మందల శ్రీధర్ రెడ్డి ఉమ్మడి సాంబయ్య ప్రసాద్ రెడ్డి వీరమల్లు గౌడ్ ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్ నరిగ రాజ్ కుమార్ దగ్గు ప్రభాకర్ రావు ప్రముఖులు సీనియర్ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతుల ఏర్పాట్లను పూర్తి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఈ నెల 28, 30 తేదీలలో శనివారం, సోమవారం రెండు రోజులు మాస్టర్ ట్రేనర్స్



చే ఎన్నికల సిబ్బంది పిఓలకు, ఏపిఓలకు, ఓ పి ఓ లకు మొదటి రోజు 450 మందికి, రెండవ రోజు 350 మంది సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడి రేసులో రంజిత్ కుమార్

**ఏంతో కాలంగా సేవలందిస్తున్న రంజిత్ కు సీనియర్ నాయకుల మద్దత్తు**

గోరికొత్తపల్లి, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో నూతన ఏర్పడిన గోరికొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష పదవి కోసం నువ్వా నేనా అన్నట్టుగా యువకులు అధిక సంఖ్యలో పోడిపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచి పది సంవత్సరాల కాలం పాటు పార్టీకి అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామ పార్టీ ఎన్ఎస్యూఐ అధ్యక్షునిగా పనిచేసిన నాకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖరారు చేయాలని పార్టీ పెద్దలను రంజిత్ కోరారు. మొదటి నుండి పార్టీలో చురుకైన కార్యకర్తగా పలువురి నాయకులతో, మండల ప్రజలతో పరిచయాలు ఉండటం, విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేసిన అనుభవం ఉండటంతో పాతతరం కాంగ్రెస్ నాయకులకు ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధిష్టానానికి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకి అత్యంత సన్నిహితంగా ఉంటూ పలు కార్యక్రమాల్లో



పాలుపంచుకోవడం తెలిసిన విషయమే. ఎన్ఎస్యూఐ నాయకుల అండదండలతో రంజిత్ కుమార్ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన అనుభవం ఉండటంతో రంజిత్ కుమార్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. కాగా ఉద్యమ స్వభావం గల రంజిత్ కుమార్ కు ఈ అవకాశం ఇవ్వడంలో సదేహించవద్దని, తగిన న్యాయం చేకూరుస్తారని పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ కార్యకర్తలు మద్దతునిస్తూ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి నిరసన సెగ



గుండాల, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): గుండాల మండలంలోని ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా బండకొత్తపల్లి గ్రామంలో భర్త చనిపోతే నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ రాలేదంటూ ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్న బాధితులు బుసిగంపల యాదమ్మ ఆమె కుమారుడు అంజయ్య సరైన సమాధానం చెప్పలేక ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గోంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రచార రథం దిగి వెళ్లిపోయారు.

# ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పథకాల ప్రచారం

**- కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా అబ్బాపూర్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**









ములుగు, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లాలోని అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అబ్బాపూర్, శ్రీరాములపల్లి, బాణాలపల్లి, కుమ్మరిపల్లిలో గల కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాలను (రైతు బంధు 15000 కల్యాణలక్ష్మి కింద వధువుకి 100016 మరియు తులం బంగారం) ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పల్లె జయపాలరెడ్డి, గుండా బిక్షపతి, నల్లెల్ల ఆనందం, కైరి మొగిలి, ఎర్రబాటి పాపారావు, అడప తిరుపతి, శంకరయ్య, మొలుగురి మొగిలి, రవీందర్, మోటపోతులరఘుపతి మరియు గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు అడప తరుణ్, మొదలగు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం

**- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన మంత్రి తన్నీరు హరీష్ రావు**

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం బిఎంఆర్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 30 రోజులు మనం అందరం కలిసి కష్ట పడితే,వచ్చే ఐదేళ్లు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మనకు సేవ చేస్తారు అన్నారు. చెడుకు వ్యాప్తి వేగం ఎక్కువ, అందుకే సోషల్ మీడియా వేదికగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కళ్ళ ముందు, ఇంటి ముందు కనబడ్డ అభివృద్ధి నమ్మాలని ప్రజలకు చెప్పాలి. కర్ణాటక రైతుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిల పడ్డట్టు అయ్యింది అని,5 గంటల కరెంట్ మాత్రమే ఇస్తాం అని స్వయంగా అక్కడి సీఎం ప్రకటించారు. అందుకే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ చాలు అని ఇక్కడ అంటున్నారు. కాంగ్రెస్ మన పథకాలు కాపీ కొట్టి, కొత్తగా చెబుతున్నది. మనది అద్భుతమైన మేనిఫెస్టో, ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి, రైతు బంధు సృష్టికర్త మన కేసీఆర్, వచ్చేసారి 16 వేలు ఇవ్వబోతున్నాం అని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే, సీఎం రైతులకు డబ్బులు ఇస్తున్నారన్నారు. అన్ని సర్వేలు బిఆర్ఎస్ మంచి మేజార్టితో గెలుపు ఖాయం అంటున్నాయి. 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నాము. సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేలు ఇవ్వబోతున్నాము. రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6 కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నాము. ఏటా 1300 కోట్లు ఎక్కువ ఖర్చు అవుతున్నా సీఎం లెక్క చేయడం లేదు అన్నారు. గురుకులాల్లో ఇప్పటికే సన్నబియ్యం ఇస్తున్నం. ఇకనుండి పెధలకుల కూడా సన్నబియ్యం ఇస్తాం, రైతు బీమా లాగానే, 5 లక్షల బీమా కోటి కుటుంబాలకు చెయ్యబోతున్నము అని చెప్పారు. బిఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లు 5వేలు చేయబోతున్నాం, కేసిఆర్ అంటే నమ్మకం, కాంగ్రెస్ అంటే అపనమ్మకం, మన మేనిఫెస్టో సూపర్ హిట్, అందుకే దీని పేరు కేసీఆర్ భరోసా అని పేరు పెట్టుకున్నాం అన్నారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది బిఆర్ఎస్ పార్టీనే, మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి కొనసాగేలా చూడాలి. కొంత మంది డబ్బుల కోసం అమ్ముడు పోతే, మేము ప్రజల్లో ఉంటాం. ప్రజల్ని నమ్ముకుంటాం, కాంగ్రెస్ పార్టీ అంటే మాటలు, మూటలు, ముఠాలు, మంటలు. వరు పడితే వాళ్ళు కాంగ్రెస్ లో నేను సీఎం నేను సీఎం అంటున్నారు. అన్ని పార్టీలు కలిసి గత ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజలు ఈడ్చి కొడితే ఎక్కడో పడ్డారు.బిఆర్ఎస్ కు 88 సీట్లు ఇచ్చారు అని, మనుషులను కొంటారు కావచ్చు కానీ తెలంగాణ ఆత్మగౌరవం కొనలేరు అన్నారు. ఉద్యమ సమయంలో ఒకరు రైఫిల్ పడితే, మరొకరు రాజీనామా చేయకుండా పారిపోయారు. తెలంగాణ ద్రోహులుగా ఉన్న వాళ్ళు కేసీఆర్ కు సాటి వస్తారా, కెసిఆర్ కు పనితనం తప్ప పగతనం తెలియదు, లేదంటే అందరినీ ఎప్పుడో లోపల వేసేవారు అన్నారు. పాలమూరు పథకం ద్వారా వచ్చే 5 ఏళ్లలో ఇక్కడకు సాగునీరు తెచ్చుకుందాం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, వివిధ మండలాల, మున్సిపాలిటీ ల అద్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్లు, బూత్ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జి లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# ఓటర్ అవగాహనకు సెల్ఫీ పాయింట్స్

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికలఅధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు ఆవశ్యకత పై జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలోఓటర్లను చైతన్యం పరిచేందుకు సెల్ఫీపాయింట్స్‌లను ఏర్పాటు చేయనైనదని, ఓటర్లు ఈవిఎం, వివిఫ్యాట్స్ పై అవగా హన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ లోని అన్ని నియోజక వర్గాలకు పంపించేందుకు సిద్ధంగా ఉంచిన సెల్ఫీ పాయింట్స్ లను పరిశీలించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, స్విప్ నోడల్ ఆఫీసర్ అశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం



రాజాపేట, అక్టోబర్ 27(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, రైతులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఇన్చార్జి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడీల నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం పాండరి, ఉపాధ్యక్షుడు మేడమైన శంకర్, సెక్రెటరీ జనరల్ నాగపురి కర్ణకార్, మండల ప్రధాన కార్యదర్శి బోనాల వెంకటేష్, ధ్యాప మల్లేష్, యూత్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మన్నే బాలయ్య, తుమ్మల భూపాల్ రెడ్డి, ఆకుల శ్రీశైలం, చింతల కనకయ్య, మండల కార్యదర్శి భాను చెందర్, రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షుడు శివకుమార్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భూసారం.. నిర్ధారణలో నిస్సారం



నరసరావుపేట : వరుసగా పంటలు సాగు చేసే క్రమంలో రసాయన ఎరువులు వాడకం వల్ల నేలలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. భూమిలో మూలకాలు ఎంత మేరకు ప్రభావితం అవుతున్నాయి. ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. దీని ఆధారంగానే ఏ పంటలు వేసుకోవాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను గ్రహించవచ్చు. ఇంతటి కీలకమైన పరీక్షలు మూడేళ్లుగా చేయకపోవడంతో భూమిలో పోషకాలకు సంబంధించి రైతులకు సమాచారం తెలియడం లేదు. సూక్ష్మపోషకాల లోపంతో పంట దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు వేయడానికి ముందుగా భూసారం పరిస్థితిని తెలుసుకోవడం అత్యంత అవసరం.

భూమి ఆరోగ్యాన్ని సూచించే పరీక్షలు క్రమంగా చేయించుకోవాలి. వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టి.. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే సమయానికి రైతులకు ఫలితాలు అందించాలి. గత మూడేళ్లుగా భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ శీతకన్ను వేసింది. ప్రస్తుతం రబీ పంటలు కూడా చేతికందే సమయం ఆసన్నమైంది. రెండు నెలలపాటు వేసవిలో పొలాలు ఖాళీగా ఉంటాయి. దీంతో భూసార పరీక్షలు చేయించడానికి అనువైన సమయమిది. భూసార ప్రయోగశాలల్లో యంత్రాలు, పనిముట్లు ఉపయోగంలో ఉంచటం.. మట్టి నమూనాలు సేకరణ, తరలింపు, పరీక్షిం చడం.. ఫలితాలను రైతులకు చేర్చటానికి అవసరమైన ముందస్తు కార్యా చరణ సిద్ధం కాలేదు. నేలలోని మూలకాల తీరుతెన్నులను, భూమి ఆరోగ్యాన్ని నిర్ధారించుకుని.. అవసరమైన పోషకాలను అందజేయడానికి భూసార పరీక్షలు అవసరం. ప్రతి మూడేళ్లకొకసారి ఈ పరీక్షలు తప్పనిస రిగా చేయించాలి. వరుసగా పంటలు సాగు చేస్తున్నందున మూలకాల స్థితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. 2020 నుంచి భూసార పరీక్షలు మరుగున పడ్డాయి.

## హాలిడే రోజు పనిచెప్తే ? లక్ష జరిమానా..

# భారతీయ కంపెనీ కొత్త పాలసీ!





దిల్లీ: ఆఫీస్‌లో పని పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోగానే.. కొలీగ్ లేదా బాస్ నుంచి ముఖ్యమైన పని ఉందంటూ మెసేజ్ లేదా ఫోన్లు రావడం సర్వసాధారణం. కొన్నిసార్లు సెలవులో ఉన్నా కూడా పని గురించి సందేహాలున్నాయని సహోద్యోగులు ఫోన్ చేస్తుంటారు. కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ప్లాన్ చేసుకున్న హాలిడే కాస్తా.. వర్క్‌ఫ్రమ్ హోమ్‌గా మారిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో కోపం రావడం సహజం. ఇది ఉద్యోగి రోజువారీ విధులపై ప్రభావం చూపిస్తుందట. అందుకే సెలవులో ఉన్న ఉద్యోగిని ఆఫీస్‌లో ఉన్నవారు పని పేరుతో ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు కార్పొరేట్ కంపెనీలు సరికొత్త విధివిధానాలను రూపొందిస్తున్నాయి. తాజాగా డ్రీమ్ 11 కంపెనీ 'డ్రీమ్11 అన్‌ప్లగ్' పేరుతో కొత్త పాలసీని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా సెలవులో ఉన్న ఉద్యోగులకు ఆఫీస్‌కు సంబంధించిన ఎలాంటి పని కేటాయించకూడదు. ఒకవేళ పనికి సంబంధించి ఫోన్, మెసేజ్, ఈ-మెయిల్ చేసినా.. బాస్‌తోపాటు, ఫోన్ చేసిన ఉద్యోగికి కంపెనీ జరిమానా విధిస్తుంది. "మనకు ఎంతో ఇష్టమైన వారితో విహారయాత్రకు వెళ్లేందుకు, వారితో కొంత సమయం గడిపేందుకు లేదా పని ఒత్తిడి నుంచి విశ్రాంతి కోసం సెలవులు తీసుకుంటాం. ఇలాంటివి ఉద్యోగి జీవనప్రమాణాలు మెరుగుపరచడమే కాకుండా, ఉత్పాదకను పెంపొందించేందుకు దోహదపడతాయి. అందుకే సెలవు రోజుల్లో ఆఫీస్ నుంచి ఉద్యోగికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని ఈ పాలసీని అమలు చేస్తున్నాం. అంతేకాకుండా కంపెనీ ఏ ఒక్క ఉద్యోగిపైనే ఆధారపడి పనిచేయడంలేదని చెప్పడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశం" అని డ్రీమ్11 తెలిపింది. ఈ పాలసీ ప్రకారం సెలవులో ఉన్న ఉద్యోగికి ఆఫీస్ పని కోసం ఫోన్ చేసిన వారికి లక్ష రూపాయలు జరిమానా విధించనుంది. ఇది కంపెనీలో ప్రతి ఒక్క ఉద్యోగికి వర్తిస్తుందని డ్రీమ్11 వెల్లడించింది. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ వేసే వారికి డ్రీమ్11 సుపరిచితమే. క్రికెట్ సహా హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడలపై బెట్టింగ్ వేసేందుకు ఈ వేదిక వీలు కల్పిస్తోంది. 2008లో ఈ కంపెనీ ప్రారంభమైంది. ఇటీవలి కాలంలో ట్విటర్, మెటా వంటి కంపెనీల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారు తమ సంస్థలో పనిచేసేందుకు రావాలని డ్రీమ్11 సహ వ్యవస్థాపకుడు హరీశ్ జైన్ ఆహ్వానించిన సంగతి తెలిసిందే. తాజాగా కొత్త పాలసీ అమలుతో మరోసారి డ్రీమ్11 వార్తల్లో నిలిచింది.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి: సీజేఐ



మంగళగిరి: కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని కాజ వద్ద నిర్మించిన ఏపీ జ్యుడీషియల్ అకాడమీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. హైకోర్టు రికార్డుల డిజిటలైజేషన్ ప్రాజెక్టుతో పాటు ఆన్‌లైన్ సర్టిఫైడ్ కాపీల జారీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను కూడా సీజేఐ ప్రారంభిం చారు. అనంతరం నాగార్జున యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు మొదటి వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులను ఉద్దేశించి సీజేఐ మాట్లాడారు. "న్యాయవ్యవస్థను పరిరక్షించేందుకు అందరి సహకారం అవసరం. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి. కేసుల సత్వర పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగపడుతుంది. న్యాయవ్యవస్థ వేగంగా సేవలందించాలంటే మౌలిక వసతులు మెరుగుపరచాలి. నూతన సాంకేతికతకు అనుగుణంగా మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. న్యాయవాదులు తెల్లచొక్కాలపై నల్ల కోటు ధరిస్తారు. తెలుపు, నలుపులను ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణలకు గుర్తులుగా పరిగణిస్తారు. న్యాయమూర్తులకు సొంత సామర్థ్యాలపై విశ్వాసం ఉండాలి. నిత్య విద్యార్థులుగా ఉంటూ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి. న్యాయవ్యవస్థలో కేసుల సంఖ్య కంటే నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చు" అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రతో పాటు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# చెరకు రైతుకు చేదు - గిట్టుబాటు కాని పంట



ఎచ్చెర్ల :చెరకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైంది. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, వన్యప్రాణుల ఇబ్బందులను ఎదుర్కొని ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్నా.. సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు కూడా కల్పించకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో రైతులు ఒకప్పుడు వరికి ప్రత్యామ్నాయంగా చెరకును సాగు చేస్తూ.. సాఫీగా జీవనం సాగించేవారు. ప్రస్తుత పరిస్థితి ఇందుకు విరుద్ధంగా మారింది. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతున్నాయి. మరోవైపు చీడపీడలు, తెగుళ్ల బెడద ఎక్కువై దిగుబడి తగ్గుతోంది. ఇంతకష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నుంచి మద్దతు ధర గిట్టుబాటు కాకపోవడంతో దిగులు చెందుతున్నారు. రువులు, పురుగుల మందులపై రాయితీలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి రాయితీలు లేకపోవడంతో సాగు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.జిల్లాలో ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, పోలాకి, నరనసన్నపేట తదితర మండలాల్లో చెరకు సాగుచేస్తున్నారు. గతంలో ఈ ప్రాంత రైతులు చెరకును విస్తారంగా పండించేవారు. అయితే, ఆమదాలవ లస చక్కెర కర్మాగారం మూతపడడంతో విస్తీర్ణం క్రమేణా తగ్గుతూ వస్తోంది. వీరంతా ఇప్పుడు విజయనగరం జిల్లాలోని సంకిలి సుగర్ ఫ్యాక్టరీకి చెరకును పంపిస్తున్నారు. చెరుకు కటింగ్ ఆర్డర్ వరకు రైతులకు ఇబ్బంది లేకపోయినా, ధర గిట్టుబాటు కావడంలేదని ఆందోళన చెందుతున్నారు. చెరకు క్వింటాకు రూ.283, టన్నుకు రూ.2,850 చెల్లిస్తున్నారు. ఇది ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గతేడాది కంటే కేవలం 8 రూపాయలు మాత్రమే క్వింటాకు పెంచారు. ఇదీ ఒక పెంపేనా అని రైతులు పెదవివిరుస్తున్నారు. ఎకరాకు 50 టన్నుల వరకు దిగుబడి వస్తే తప్ప పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు.జిల్లాలో ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, పోలాకి, నరనసన్నపేట తదితర మండలాల్లో చెరకు సాగుచేస్తున్నారు. గతంలో ఈ ప్రాంత రైతులు చెరుకును విస్తారంగా పండించేవారు. అయితే, ఆమదాలవ లస చక్కెర కర్మాగారం మూతపడడంతో విస్తీర్ణం క్రమేణా తగ్గుతూ వస్తోంది. వీరంతా ఇప్పుడు విజయనగరం జిల్లాలోని సంకిలి సుగర్ ప్యాక్టరీకి చెరకును పంపిస్తున్నారు. చెరుకు కటింగ్ ఆర్డర్ వరకు రైతులకు ఇబ్బంది ప్రస్తుతం 30 టన్నులకు మించి దిగుబడి రావడంలేదని వాపోతున్నారు. ఎకరా చెరకు సాగుకు రూ.15వేలకు పైబడి, కటింగ్, ట్రాన్స్‌పోర్ట్‌కు టన్నుకు మరో రూ.2,500 ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టన్నుకు రూ.2,850 ధర చెల్లిస్తే పంటను సాగుచేసేదెలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మద్దతు ధరను పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు దాదాపు రాయితీలన్నీ నిలిపివేశారు. గతంలో పంట పొలంలో బావి తవ్వడానికి, ఆయిల్ ఇంజన్లు, పవర్ టిల్లర్లు, ఎరువులు, పురుగుల మందులపై రాయితీలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి రాయితీలు లేకపోవడంతో సాగు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చెరుకును సాగుచేసేవారు కనుమరుగయ్యే ప్రమాదముందని చెబుతున్నారు. చెరుకుకు సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇచ్చిన రాయితీలు కూడా నిలిపివేశారు. దీంతో చెరుకు సాగు చేయడం మరింత కష్టమైంది. రైతులను ప్రోత్సహించకపోతే భవిష్యత్‌లో చెరువు సాగు క్రమేణా తగ్గే అవకాశం ఉంది.

# రాజకీయ చట్రంలో రోడ్డు అలైన్‌మెంట్



నిర్మల్, : జిల్లాలో కొత్త కలెక్టరేట్ మీదుగా వెళ్లే ప్రధానరోడ్డు నిర్మాణ వ్యవహారం రాజకీయ చక్రబంధంలో చిక్కుకుందన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు కొంతమంది ఈ రోడ్డు అలైన్‌మెంట్‌ను తలకిందులు చేస్తూ లక్షల రూపాయలు సెటిల్‌మెంట్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెతుత్తున్నాయి. నేషనల్ హైవేనంబర్ 61, రెడ్డి ఫంక్షన్‌హాల్ ఎదురు నుంచి ఎల్లపెల్లి మీదు గా బంగల్‌పేట్ వరకు ఈ రోడ్డును నిర్మించేందు కోసం ప్రభుత్వం రూ. 28 కోట్లను మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే మొదటశిఖం భూమిని తాకకుండా ప్రైవేటు భూములను సేకరించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. 80 అడుగులతో నాలుగు వరుసలుగా నిర్మించే ఈ రోడ్డుకు ఇరువైపులా విలువైన భూములు ఉండడం, ఆ భూముల ధరలు కోట్ల రూపాయల్లో పలుకుతున్న కారణంగా అధికార బీఆర్ఎస్ పార్టీ నేతల కన్ను ఇటువైపు పడింది. వారంతా భూముల యజమానులతో సెటిల్‌మెంట్‌లు చేసుకొని వారి భూముల నుంచి రోడ్డు నిర్మాణం జరగకుండా అలైన్‌మెంట్‌లను మార్చినట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ భూములకు ఆనుకొని ఉన్న శిఖంభూమిలో రోడ్డును శిఖంభూమిలోకి రోడ్డును మార్చినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే బీజేపీ నాయకులు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసి శిఖంభూముల్లో రోడ్డును నిర్మించవద్దని భూసేకరణకు సంబంధించి నిధులు కూడా మంజూరైనప్పటికి అ?ధికార పార్టీ నాయకులు శిఖం భూముల్లో రోడ్డును నిర్మించాలంటూ ఒత్తిడి తీసుకువస్తుండడం చర్చనీయాంశమవుతోంది. కొంతమంది అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు గత వారం రోజుల నుంచి సంబంధిత అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి అలైన్‌మెంట్‌నే మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ నాయకుల ఆందోళనలతో అధికారులు అప్రమత్తం కాగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సైతం ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రెండు రోజుల క్రితం మంత్రి పార్టీ నాయకులతో మాట్లాడి అలైన్‌మెంట్‌ను మార్చే విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న క్రమంలో మళ్ళీ ఈ అలైన్‌మెంట్ వ్యవహారం పార్టీ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే అవకాశం ఉందన్న భావనతో మంత్రి పాత అలైన్‌మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలంటూ అ?ధికారులను ఆదేశించినట్లు సమాచారం. కాగా జిల్లా కలెక్టర్‌తో కూడా మంత్రి ఈ విషయమై చర్చించి నిబంధనల ప్రకారం రోడ్డును నిర్మించాలని ఎక్కడ కూడా అలైన్‌మెంట్ మార్పు జరగకుండా చూడాలని ఆదేశించినట్లు చెబుతున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ కూడా పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో చర్చించి అలైన్‌మెంట్ మార్పు చేయవద్దని మొదట్లో నిర్దేశించిన విధానంలోనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని హెచ్చరించినట్లు సమాచారం. గత కొద్దిరోజుల నుంచి అధికార పార్టీ నేతల భూముల విషయంలో ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు చేయడం సర్వేనంబర్‌లతో సహా ఆధారాలు చూపుతున్నామని విచారణకు సిద్ధం కావాలంటూ డిమాండ్

చేయడం లాంటి వ్యవహారాలు చర్చనీయాంశమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ కలెక్టరేట్ కొత్త రోడ్డు అలైన్‌మెంట్ వ్యవహారంపై ఆరోపణలు వెల్లువెత్తుతుండడం అ?ధికార బీఆర్ఎస్ పార్టీకి మింగుడు పడడం లేదంటున్నారు. చిలికి చిలికి గాలివానలాగా అలైన్‌మెంట్ మార్పు విషయం అ?ధికార బీఆర్ఎస్ పార్టీకి చిక్కుముడిగా మారే ప్రమాదం లేకపోలేదంటున్నారు.

# జ్వరమొచ్చిందా..భయం వద్దు

హైదరాబాద్:కొవిడ్ ప్రభావం తగ్గాక.. జలుబు, దగ్గు వస్తే అదే తగ్గిపోతుందిలే అనే ధైర్యం ఉండేది. జ్వరం వస్తే పారాసిటమాల్ వేసుకుంటే సరిపోతుందనుకునే పరిస్థితి వచ్చేసింది. కానీ.. ఒమైక్రాన్ బీఎఫ్-7 వేరియంట్‌తో చైనా అతలాకుతలమవుతోందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో.. నగరంలో చాలామందిలో ఆందోళన మొదలైంది. కాస్త దగ్గొచ్చినా, గొంతు నొప్పి అనిపించినా.. ఒళ్లు వెచ్చబడినా.. 'ఇది అదేనేమో' అనే భయం చోటుచేసుకుంటోంది. వెంటనే వైద్యులవద్దకు వెళ్తున్నారు. అయితే వైద్యులు మాత్రం అంత భయపడాల్సిన పని లేదని అంటున్నారు. చలికాలం సహజంగానే జబ్బుల సీజన్ అని గుర్తుచేస్తున్నారు. ఈ సీజన్‌లో వైరల్ ఇన్ఫెక్షన్లు, ఆయాసం, జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు సాధారణమేనని వారు చెబుతున్నారు. ఇటీవలికాలంలో చాలామంది వైరల్ ఫీవర్ల బారిన పడుతున్నారని.. కొవిడ్ లక్షణాలు కూడా ఇంచుమించు అలాగే ఉండడంతో ప్రజలు భయపడుతున్నారని వైద్యులు తెలిపారు. జ్వరం, జలుబు, దగ్గు వంటివి వస్తే వెంటనే భయపడాల్సిన పని లేదని.. రెండు, మూడు రోజులపాటు పారాసిటమాల్ వంటి మందులు వేసుకుని చూడాలని.. అప్పటికీ లక్షణాలు తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. జ్వరం వచ్చిన రెండు, మూడు రోజుల తర్వాత లక్షణాల తీవ్రత పెరిగితే.. కొవిడ్ ఉందా లేదా అనేది నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుంది. కొవిడ్ ప్రభావం లేకపోతే లక్షణాల ఆధారంగా వైద్యుల సలహా మేరకు మందులు వాడాల్సి ఉంటుంది.

మధుమేహం, మూత్రపిండాలు, అవయవాల మార్పిడి, గుండె, కాలేయం, ఊపిరితిత్తుల ఇబ్బందులున్న వారు కాస్త అప్రమత్తంగా ఉండాలి. వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. ఇప్పుడు కొవిడ్ బారిన పడినా.. గతంలో మాదిరిగా ఊపిరితిత్తుల సమస్యలు ఎవరికీ రావట్లేదు. ఆయాసం కూడా ఎవరిలో కనిపించట్లేదు.

ఆస్పత్రుల్లో అడ్మిషన్లు కూడా పెద్దగా ఉండట్లేదు. ఒకటి, రెండు రోజులపాటు జలుబు, జ్వరం ఉంటున్నాయి. అయిదారు రోజుల్లో దగ్గు తగ్గిపోతోంది. కొవిడ్ సాధారణ జలుబు మాదిరిగా మారింది. దానిగురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మూడు నాలుగు రోజులకు మించి ఇబ్బందులు ఉంటే డాక్టర్‌ను కలవాలి. కొవిడ్‌కు ఇప్పటికే చాలా మంది టీకాలు తీసుకున్నారు.

# మూడేళ్లుగా రాయితీ బంద్



జగిత్యాల :మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేం దుకు మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు అడగగానే ఇస్తున్నారు. ఇస్తున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ మహిళలు ఆదర్శంగా నిలుస్తు న్నారు. అంతా భాగానే ఉన్నా తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీ రాక మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. మండల పరిధిలో 1300 మహిళా సంఘాలు ఉండగా 15,600కుపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ప్రతి నెలా పొదుపు చేయటం, బ్యాంకులు ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవటం, ఇంటి అవస రాలకు రుణాలు తీసుకున్నారు. రెండేళ్ల క్రితం రూ. 24 కోట్ల మేరా రుణాలు అందుకోగా గతేడాది రూ. 30 కోట్ల వరకు ఇచ్చారు. ఈ ఏడాది రూ. 40 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకు న్నారు. అయితే ఇన్ని కోట్ల రుణాలు ఇస్తున్నా మహిళల నుంచి బ్యాంకర్లు వడ్డీ, అసలు వసూలు చేస్తున్నారు. మహిళల నుంచి వసూలు చేసిన వడ్డీకి ప్రభుత్వం బ్యాంకుకు రాయితీ చెల్లిస్తే బ్యాంకర్లు మహిళల ఖాతాల్లో జమ చేసేవారు. మూడేళుగా వారికి వడ్డీ రావటంలేదు. దాదాపు ఈ మూడేళ్లలో జగిత్యాల గ్రామీణ, అర్బన్ మండలాల్లో రూ.కోటికి పైగా వడ్డీ రావాల్సి ఉంది. ప్రభుత్వం ఇచ్చే రాయితీ విడుదల చేస్తే తమకు ఎంతో ఉపయోగప డనుందని పేర్కొంటున్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో అడగగానే రుణాలు ఎంతైనా ఇస్తున్నారు. తీసుకున్న రుణాలకు వడ్డీ 13 నుంచి 15 శాతం మేరా బ్యాంకులను బట్టి వసూలు చేస్తున్నాయి. వడ్డీ లేని రుణం అని చాలా మంది మహిళలు అవసరం లేకున్నా తీసుకుంటున్నారు. తీరా రుణాలకు వడ్డీ రాయితీ రాకపోవటంతో కొందరు విముఖత చూపుతున్నారు. సంఘ సమావేశాల్లోనూ వడ్డీ రాయితీపై అడుగుతున్నా అధికారులు సైతం మాట్లడటంలేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే వడ్డీ వస్తుందని.. ఆలస్యమవుతుందని అధికారులు సమాధానం ఇస్తున్నారు.

# సహకార ఉద్యోగులకు భద్రత




పెద్దపల్లి :ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగాలపై ప్రభుత్వం భరోసా కల్పించింది. హెచ్‌ఆర్ పాలసీ తీసుకరావడంతోపాటు పాలకవర్గాల చైర్మన్లకు సంఘ లావాదేవీలను బట్టి గౌరవ వేతనాలను పెంచడంతో వారికి మరింత బా ధ్యత పెరిగింది. దీంతో రైతాంగానికి గతంలో కంటే మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడను న్నది. హెచ్‌ఆర్ పాలసీతో ఉద్యోగులు, సిబ్బంది వేత నాలు పెరగడంతో పాటు చైర్మన్ల గౌరవ వేత నాలు కూడా పెరగనున్నాయి. కేటగిరీల వారీగా సంఘా లను విభజించి ఉద్యోగుల సంఖ్యను కూడా కేటా యించారు. జిల్లాలోని పెద్దపల్లి, అప్పన్నపేట, సుల్తా నాబాద్, చిన్నకల్వల, కనుకుల, సుద్దాల, గర్రెపల్లి, ఎలిగేడు, ధూలికట్ట, జూలపల్లి, నందిమేడారం, పత్తి పాక, కాల్వశ్రీరాంపూర్, కూనారం, పొత్కపల్లి, ముత్తారం, మంథని, కమాన్‌పూర్, కన్నాల, మేడిప ల్లిలో మొత్తం 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల నిర్వహణకు ఒక సీఈవో, ఆ సంఘం లావాదేవీలను బట్టి సిబ్బందిని నియమించుకుని వేతనాలు ఇస్తూ నడి పిస్తున్నారు. ఈ సంఘాల ద్వారా రైతులకు కావా ల్సిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహార మందులు విక్రయించడంతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. కొన్ని సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంపులు, ఇతరత్రా వ్యాపారా లను కూడా కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు సం ఘాల చైర్మన్లకు గౌరవ వేతనంగా నెలకు 1250 రూపాయలు ఇస్తున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులకు ఇస్తున్నట్లుగా తమకు కూడా వేతనాలు ఇవ్వాలంటూ ఆరేళ్లుగా సహకార సంఘాల చైర్మన్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రం ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. సంఘం లావాదేవీలను బట్టి వారికి వేతనాలు ఇచ్చుకుంటూపోతున్నారు. వారికి ఎలాం టి సెలవులు లేవు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న విధంగా ఎలాంటి ప్రయోజనాలు లేకుండా పోయా యి. కనీసం బీమా సౌకర్యం కూడా లేదు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. ఎట్టకేలకూ స్పందించిన ప్రభుత్వం సంఘాల పనితీరు, వాటి లావాదేవీలు అంశాలపై అధ్యయనం చేసిన ప్రభుత్వం ఉద్యోగులు, సిబ్బందికి హెచ్‌ఆర్ పాలసీ తీసుక వచ్చింది. ప్రభుత్వం తీసుకవచ్చిన హెచ్‌ఆర్ పాలసీతో ఉద్యోగులు, సిబ్బంది జీతాలు పెరగనున్నాయి. సెక్రెటరీ(సీఈవో)లుగా పనిచేస్తున్న వారికి ప్రస్తుతం 20 నుంచి 30 వేల వరకు వేతనాలు ఇస్తున్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలుతో వారికి కనీసం 6,975 నుంచి గరిష్టంగా 21,725 రూపాయల వరకు పేస్కేల్‌ను వర్తింపజేయనున్నారు. అలవెన్సులతో కలుపుకుని వేతనాలు ప్రస్తుతం ఉన్నవాటి కంటే బాగానే పెరగనున్నాయి.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



మాడ్గులపల్లి, : గ్రామాల అభివృద్ధికి ప్ర భుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలంలోని ఇసుకబావిగూడెం, తోపుచర్ల, కుక్కడం, చిరుమర్తి గ్రామాల్లో సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు విడుదల చేసి సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఇస్కబావిగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జిన్నా వెంకట్‌రెడ్డి, పుట్ట శ్రీను, వార్డుసభ్యులు మొత్తం వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, నాయకులు చొక్కారావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సర్పంచ్‌లు అలుగుబెల్లి గోవిందరెడ్డి, నిమ్మల గోవిందమ్మ, మారుతి వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, మంగా యాదయ్య, సైదులు, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, పాల్గొన్నారు. మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి, మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన వ్యవసాయ యంత్రాలు, పరికరాల అద్దె కేంద్రమైన కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఇరుగు వెంకటయ్య, పుట్టల భాస్కర్, నాగవెల్లి శంకర్, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, పుట్టల పౌల్, దుర్గారెడ్డి, జడ మట్టయ్య, దైద జాన్సన్, ఎంపీడీవో నరసింహ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, పగడాల రవి, యాదగిరి పాల్గొన్నారు.

# హరితహారానికి ముందస్తు సన్నద్ధం



జగిత్యాల : హరితహారానికి రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రాదాన్యతనిస్తోంది. గత ఎనిమిది విడతల హరితహారం విజయవంతమైన స్ఫూర్తితో జిల్లాలో తొమ్మిదవ విడత హరితహారం కా ర్యక్రమం చేపట్టడానికి అధికార యంత్రాంగం ముందస్తుగా సన్నద్ధమవు తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో వచ్చే జూలైలో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. హరి తహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రణాళికాబద్ధంగా అ డుగులు వేస్తున్నారు. గ్రామ గ్రామాన వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, రాయికల్, మెట్‌పల్లి మున్సిపా లిటీల్లో పాటు అన్ని పంచాయతీల్లో అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది హరితహారంలో భాగంగా నాటేందుకు డీఆర్డీఏ ద్వారా జిల్లాలో 17.50 లక్షల మొక్కల లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాలో గతేడాది డీ ఆర్‌డీఏ ద్వారా దాదాపుగా 30 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా మి గితా ఇతర శాఖల ద్వారా మరో 10 లక్షల మొక్కలను నాటించారు. అంతే కాకుండా ఇంటింటికీ సెర్ప్ ద్వారా 5 లక్షల మొక్కలను పంపిణీ చేయగా, అటవీ శాఖ ద్వారా 5 లక్షల మొక్కలను నాటారు. తొమ్మిదవ విడత హరి తహారంలో డీఆర్‌డీఏ ద్వారా జిల్లా వ్యాప్తంగా 17.50 లక్షలు కాగా ఇందు లో 13 లక్షలు ప్లాంటేషన్ మొక్కలు, 4.50 లక్షలు ఇంటింటికి అందించే పూల, పండ్ల మొక్కలు పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. గ్రామా లు, ప్రభుత్వ శాఖల వారీగా లక్ష్యాన్ని నిర్ధేశించి మొక్కలను సిద్ధం చేస్తు న్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తం గా మొక్కలు పెంపకం జరపడంపై దృష్టి సారించారు. జిల్లాలో మండలాల వారిగా మొక్కల లక్ష్యాన్ని అధికారులు నిర్ధేశిం చారు.


# సహకార రంగంలో సంస్కరణలు




నల్లగొండ, : సహకార వ్యవస్థలో రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న సంస్కరణలు దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తున్నామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. డీసీసీబీలో పాలకవర్గం సమావేశ అనంతరం పీఏసీఎస్, ఎఫ్ఎసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా సహకార ఉద్యోగుల భద్రత కోసం హెచ్‌ఆర్ పాలసీని సీఎం కేసీఆర్ అమ లు చేశారన్నారు. చైర్మన్ల గౌరవ వేతనం ఇప్పటి వరకు రూ. 1250 ఉండగా, దాన్ని రూ. 7500, రూ. 15000 వరకు పెంచారన్నా రు. మూడేళ్ల క్రితం బ్యాంకు టర్నోవర్ రూ. 900కోట్లు ఉంటే తా ను బాధ్యత చేపట్టాక తర్వాత టర్నోవర్ రూ. 2,030 కోట్లకు చేరిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే డీసీసీబీ, పీఏసీఎస్ సిబ్బందికి ప్రతీ నెల 5వ తేదీలోగా వేతనాలు ఇస్తున్నామన్నారు. అదే విధంగా ఉద్యోగాల్లో 25శాతం కోటా కల్పిస్తామన్నారు.

అనంతరం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించా రు. అంతకుముందు సహకార ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, పీఏసీఎస్ చైర్మన్లకు గౌరవ వేతనంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రెండు జీవోలకు పాలకవర్గ సమావేశంలో డీసీసీబీ ఆమో దం తెలిపింది. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎసకేవీ గౌరవ అధ్యక్షుడే రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు రమేషబాబు, మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శేఖర్‌గౌడ్, రమేష్, కృష్ణ, శ్రీనివాసరావు, రాజు, శంకర్, సాయిరెడ్డి, జంగారెడ్డి, మల్లిఖార్జున్, డీసీసీబీ సీఈవో మదన్‌మోహన్, వైస్‌చైర్మన్ దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధి తథ్యం: కలెక్టర్



తిరుపతి: తెలుగు నూతన సంవత్సరాది వేళ శుభాలు జరిగి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం ఖాయమని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించి, ఉగాది పచ్చడి పంచిపెట్టారు. పంచాంగ శ్రవణకర్త బ్రహ్మర్షి శివరామశర్మ మాట్లాడుతూ కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ బాలాజీ, డీఆర్వో శ్రీనివాసరావు ముగ్గురు శ్రీవారి పేర్లతో ఉండటం స్వామివారి అనుగ్రహమేనన్నారు. శోభకృత్ నామ సంవత్సరం రాష్ట్రంలో రాజకీయ ఒడిదొడుకులు ఉంటాయన్నారు. అనంతరం జిల్లా పరిధిలో ఎంపిక చేసిన అర్చకులు వెంకట సుబ్రహ్మణ్యం, ఫణీంద్రగౌతమ్, మూర్తి గురుకల్‌ను అధికా రులు సత్కరించి ఒక్కొక్కరికి రూ. 10,116 చొప్పున అందజేశారు. సమావేశంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, ప్రొటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, గుడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో జయరాములు, తహసీల్దార్ కుప్పయ్య, డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



సిరిసిల్ల : 'మన ఊరు మనబడి' కింద మొదటి విడత చందుర్తి, రుద్రంగి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అన్ని పనులను జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరే ట్‌లో పనుల పురోగతిపై విద్యాశాఖ, ఆర్అండ్‌బీ, గ్రామీణ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. చందుర్తి మండలంలో మొదటి విడతలో 'మన ఊరు మనబడి' కార్యక్రమం కింద రూ. కోటి 58 లక్షలతో 15 ప్రభుత్వ పాఠ శాలల్లో, రుద్రంగి మండలంలో రూ. 36 లక్షలతో 6 ప్రభుత్వ పాఠశాలల్లో సివిల్ పనులు చేపట్టా మని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. స్కూల్ వారీగా పనుల పురోగతిని పనుల ప్రారం భానికి ముం దు, తర్వాత ఫొటోలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్‌కు వివ రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పనులు పరిశీలి స్తూ సంక్రాంతిలోగా క్వాలిటీతో పనులు పూర్తి చేయాలన్నారు. మోడల్ స్కూల్‌లో పెండింగ్ పనులను జనవరి 5వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్, జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, సంబం ధిత ఎంపీడీవోలు, ఎంపీవోలు విద్యాశాఖ అధికారులు అధికారులు,*పీఆర్ ఇంజనీర్లు ఉన్నారు. చందుర్తి, రుద్రంగి మండలాలలో దళిత బంధు యూనిట్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికా రులను ఆదేశించారు. చందుర్తి, రుద్రంగి మండలాలలో దళితబంధు పథకం యూనిట్ల గ్రౌండింగ్ పురోగతిపై కలెక్టరెట్‌లో అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ వినోద్‌కుమార్‌తో సంబంధిత మండ లాల ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ సమీక్షిం చారు. చందుర్తి మండలంలో 12 యూనిట్లు, రుద్రంగి 6 యూనిట్ల గ్రౌండింగ్ పురోగతిని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

# కిలో పత్తి కూడా కొనలే!



ఆదిలాబాద్ : జిల్లాలో సీసీఐ వాణిజ్యపరంగా పత్తి కొనుగోళ్లకు సిద్ధం కావడంతో ధర పెరుగుతుందని రైతులు భావించారు. కానీ సీసీఐ తీరు ఇందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు కిలో పత్తి కూడా కొనుగోలు చేయకపోగా వ్యాపారుల కన్నా తక్కువ ధరను ప్రకటిస్తున్నారు. సీసీఐకి పత్తిని విక్రయించాలనుకునే రైతులు కూడా ధర తక్కువగా ఉండటంతో.. వ్యాపారులకే అమ్ముకొంటున్నారు. వాణిజ్య పరంగా పత్తిని కొనుగోలు చేయాలనుకునే సీసీఐ అంతర్జాతీయ మార్కెట్‌లో ఉండే ధరలతో పాటు ఇటు రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో స్థానిక వ్యాపారుల కంటే క్వింటాలుకు రూ.200–500 ఎక్కువగా ఉంటే.. విక్రయించే అవకాశం ఉండేది. మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారుల ధర క్వింటాలుకు రూ.7,700 ఉంటే సీసీఐ ధర రూ.7,500 ఉంది. జిల్లాలో ఈ మధ్య వాతావరణంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో పత్తిలో తేమ తగ్గడంతో ధర పెరుగుతుందని భావించారు. కానీ నెల రోజుల నుంచి ధర పడిపోతుండటం రైతులను కలవరపరుస్తోంది. సీసీఐ మార్కెట్లోకి రావడంతో ధరలో మార్పు వస్తుందని ఆశించినా, వ్యాపారుల కంటే తక్కువ ధరను ప్రకటిస్తుండటంతో.. రైతులు మండిపడుతున్నారు. జిల్లా మొత్తంలో ఇప్పటి వరకు అయిదు లక్షల క్వింటాళ్ల పత్తి అమ్మకం కాగా.. ఇందులో అత్యధికంగా ఆదిలాబాద్ మార్కెట్‌లో 1.90 లక్షల క్వింటాళ్ల విక్రయమైంది. జిల్లా మొత్తంలో ఆదిలాబాద్‌లోనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీసీఐ ఇప్పటి వరకు రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయలేదు. పత్తి తక్కువగా ఉండటం, గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఇళ్లల్లో నిల్వ చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ధర ఎక్కువగా లేకపోవడంతో సీసీఐ కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేస్తోంది. పత్తిలో తేమ తగ్గుతుండటంతో రైతులకు ధర ఎక్కువగా వస్తుంది. నిబంధనల మేరకు మార్కెట్‌లో నిర్ణయించిన ధర 8 శాతం తేమ ఉంటే ఇస్తారు. అంతకంటే ఎక్కువ ఉంటే తేమ ఒక్కో శాతం చొప్పున కోత విధిస్తారు. క్వింటాలు ధర రూ.7,700 ఉండటంతో 210 మంది రైతులు 3502 క్వింటాళ్ల పత్తిని విక్రయించారు. ఇందులో 90 శాతం మంది 8 శాతం తేమతోనే మార్కెట్‌లో నిర్ణయించిన ధరతో విక్రయించారు.

# కీలక పోస్టులు ఖాళీ.. అభివృద్ధికి ఆటంకం




మంచిర్యాల :మంచిర్యాల పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న పోస్టులతో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారింది. దీంతో పురపాలికకు ఆదాయ వనరులు రాకుండా పోతున్నాయి. ఇక్కడి గ్రేడ్–1 మున్సిపాలిటీలో అన్ని విభాగాల్లో కలిపి 180 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా 100 మంది పని చేస్తున్నారు. ఇంకా 80 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొందరు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి డిప్యూటేషన్‌పై రాగా, ఇక్కడి నుంచి మరికొందరు ఇతర పట్టణాలకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ప్రధాన విభాగాల్లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో పట్టణ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. పారిశ్రామిక ప్రాంతాలకు మంచిర్యాల ప్రధాన కేంద్రం కావడంతో ఇక్కడ రోజురోజుకు భవన నిర్మాణ రంగం విస్తరిస్తోంది. సిబ్బంది కొరత కారణంగా ఆయా వార్డుల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అభివృద్ధి పనులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. పురపాలక ఇంజినీరింగ్ విభాగంలో ఒక ఇంజినీరు, ఇద్దరు సహాయం ఇంజినీరు పోస్టులు ఉండాలి. ఆ పోస్టులు ఇక్కడ ఖాళీగా ఉండటంతో ఇతర మున్సిపాలిటీలో పని చేసే ఒక ఇంజినీరు, మరో సహాయ ఇంజినీరు ఇక్కడికి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇక్కడి పనిచేసే సహాయ ఇంజినీరు మరో పట్టణానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. సిబ్బంది కొరతతో అధికారుల పర్యవేక్షణ తగ్గి అభివృద్ధి పనులకు ఆటంకంగా మారింది. గత మూడేళ్లలో ఇక్కడ వివిధ పథకాల ద్వారా రూ.78.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇప్పటికే రూ.28.53 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.48.53 కోట్లతో చేయాల్సిన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ ఇద్దరు పారిశుద్ధ్య విభాగం అధికారులు ఉండాల్సి ఉండగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ఒకరికి ఇన్‌ఛార్జి అధికారిగా నియమించి పరిశుభ్రత పనులపై పర్యవేక్షణ చేయిస్తున్నారు.

ఇక్కడ రోజుకు 45 మెట్రిక్ టన్నుల చెత్త వెలుబుతుంటే, 44 మెట్రిక్ టన్నులు తొలిగిస్తున్నారు. ఆతొలగించిన చెత్తను ఊరు బయట కాలబెట్టడంతో పొగ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం లేదు. మంచిర్యాలలో వివిధ పన్నులు వసూలు చేయడానికి ఇక్కడ బిల్ కలెక్టర్ పోస్టులు అయిదు కేటాయించగా ఒకరు మాత్రమే ఉన్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సిబ్బంది కొరత కారణంగా భారీగా ఆస్తి పన్ను బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పాత పన్ను బకాయిలు కలుపుకొని రూ.17.60 కోట్లు రావాల్సి ఉండగా, ఇప్పటికీ రూ.6.71 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.10.88 కోట్లు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి.

# వృథా నీరు.. వంద ఎకరాల్లో సాగు

కాగజ్‌నగర్ : రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన సిర్పూరు పేపరు మిల్లు(ఎస్పీఎం) వృథా నీటితో సమీప గ్రామాల ప్రజల సాగు భూములు సస్యశ్యామలం అవుతున్నాయి. ఒకప్పుడు వర్షాధారంపైనే ఆధారపడ్డ రైతులు ఇప్పుడు రెండో పంటకు సన్నద్ధమవుతున్నారు. మిల్లు ప్రారంభించిన మొదట్లో వృథా నీటిని సమీపంలోని పైపుల ద్వారా పెద్దవాగులో కలిపేవారు. దీనివల్ల నీరు కలుషితం అవుతుందని ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో శుద్ధి ప్రక్రియకు శ్రీకారం చుట్టినా.. ఆ నీటిని వాడుకోవడానికి రైతులు కూడా భయపడ్డారు. పునరుద్ధరణ అనంతరం ఎస్పీఎం ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు రైతుల పొలాల్లోకి నీటి సరఫరాకు వీలుగా పైపులైన్లు, వాల్వ్‌లు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం వంద ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. సిర్పూరు కాగితం మిల్లు(ఎస్పీఎం) నిజాం కాలంలో ప్రారంభమైన పరిశ్రమ. ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కల్పించిన మిల్లు నష్టాలు, సాంకేతిక సమస్యలో 2014 సెప్టెంబరులో మూతబడి.. అనంతరం ప్రభుత్వ రాయితీలతో 2018 ఆగస్టు 2న ప్రారంభమైంది. మిల్లులో ప్రతిరోజు దాదాపు 300 టన్నుల కాగితం ఉత్పత్తి జరుగుతోంది. ఆ ఉత్పత్తికి అవసరమైన నీటిని పెద్దవాగు ఎస్పీఎం పంప్‌హౌజ్ ద్వారా సరఫరా జరుగుతోంది. కాగితం ఉత్పత్తికి వినియోగించిన నీటిని తిరిగి యాజమాన్యం మిల్లులోని ప్రత్యేక ప్లాంటులో శుద్ధి చేసి కాలువ ద్వారా పెద్దవాగులో కలిపేవారు. అనంతరం ఆ శుద్ధినీటిని సాగుకు వినియోగించాలని తలచి.. యాజమాన్యం రైతులతో చర్చలు జరిపింది. కొన్నేళ్ల క్రితమే యాజమాన్యం మిల్లులో నుంచి కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ధార్‌బస్తీ, కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి, జీడిచెను పంట పొలాల్లోకి దాదాపు మూడు కిలోమీటర్లు పొడవు ప్రధాన పైపులైన్, ట్యాంకును ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకులో నీరు నిల్వ చేసి పొలాలకు కాలువల



ద్వారా అందిస్తున్నారు. పొలాల మధ్యలో రైతులకు అనుకూలంగా మూడు చోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేశారు. రైతులు అవసరమైనప్పుడు ఆ వాల్వ్ ద్వారా పొలాలకు ఆ నీటిని వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం 35 మంది రైతులు దాదాపు వందకుపైనే ఎకరాల్లో పత్తి, కంది పంట సాగు చేస్తున్నారు. రైతులకు అవసరం లేని సమయంలో ఆ నీటిని కాలువ ద్వారా పెద్దవాగులోకి వదులుతున్నారు. 20 ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నా. పత్తి మొక్క ఏపుగా పెరిగి దిగుబడి కూడా బాగా వచ్చింది. గతంలో ఇక్కడ వర్షాధార పంటలే పండించేవాళ్లం. సాగునీటి సదుపాయం లేక చాలా భూమి బీడుగా ఉండేది. ఎస్పీఎం యాజమాన్యం కృషి వల్లే తమకు సాగునీటి సమస్య తీరింది. కాగితం ఉత్పత్తికి నీటిని వినియోగించి, ఆ నీటిని ప్రత్యేక ప్లాంటులో శుద్ధి చేసిన తర్వాతే పంట పొలాలకు ప్రత్యేక పైపులైన్ ద్వారా విడుదల చేస్తున్నాం. మొదట్లో రసాయనాల నీరు అని కొంత మంది వెనకడుగు వేశారు. ప్రస్తుతం పంట దిగుబడులు సైతం బాగుండటంతో రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. నీటి విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదు.

# ప్రమాదమని తెలిసినా.. పట్టించుకోరు

ఆదిలాబాద్: ప్రమాదమని తెలిసినా సంబంధిత అధి కారులు పట్టించుకోవటం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తారు రోడ్డును గోదాముల మాదిరి మారుస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నిర్మల్ నుండి నిజామాబాద్ జిల్లా గుమ్మిర్యాల మీదుగా జగిత్యాల, కరీంనగర్, వరంగల్ తది తర జిల్లాలకు వెళ్లే అంతర్ జిల్లా రహదారిపై గత చాలా రోజులుగా వరి ధాన్యం సంచులు టప్పీ చేసి ఉంచారు. ఈ దృశ్యం కూడా అలాగే కనిపించింది. ఈ ధాన్యం సంచుల టప్పీ ఉండటం కారణంగా ఎదురెదురుగా వా హనాలు వస్తున్నప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలాగే రాత్రి సమయంలో ఎదురెదు రుగా వాహ నాలు వస్తున్నప్పుడు లైట్ ఫోకస్‌కు ఈ సంచుల టప్పీ కనిపించకుండా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. మక్కలు, ధాన్యం ఆరబోయటం వలన గతంలో మునిపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి శ్రీని వాస్ ఎదురుగా వస్తున్న ఇసుక



ట్రాక్టర్‌కు తన కారుతో ఢీకొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇలాంటి ప్రమా దాలు ఎన్ని జరిగినా సంబంధిత అధికారులు పట్టించు కోవటం లేదని పలువురు అసహనం వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని స్థానిక ఎస్పై రాహుల్ గైక్వాడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. రో డ్డుపై పంటలు ఆరపోయటం, ఎవరూ వ్యవహా రించిన చర్యలు తీసుకుంటా మన్నారు.

# అభివృద్ధి పేరుతో అక్రమ తరలింపు



వేములవాడ:అభివృద్ధి పనుల పేరుతో కొంత మంది గుత్తేదారులు ఇసుకను సొంత ప్రయోజనాలకు వినియోగించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అభివృద్ధి పనులకు ఇసుకకు అనుమతించిన అధికారులు అది ఏ మేరకు నిర్మాణాల వద్దకు తరలిస్తున్నారనేది పర్యవేక్షణ చేయకపోవడంతో గుత్తేదారులకు వరంగా మారింది. మూలవాగులో ఇసుక తీతకు అనుమతిస్తున్న అధికారులు దాని మీద పర్యవేక్షణ లేకపోవడంతో పెద్ద ఎత్తున గుత్తేదారులు సొంత నిర్మాణ పనులకు తరలిస్తున్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున జరిగే నిర్మాణాలకు అక్రమంగా తీసుకెళ్తున్నారు. కొందరు గుత్తేదారులు ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే అదనుగా భారీగా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి ఇస్తున్న అధికారులు ఇసుక సక్రమంగా ప్రభుత్వ పనుల వద్దకు చేరుతుందా? లేదా? అనేది పర్యవేక్షించడం లేదు. యాభై శాతం ట్రిప్పులు ప్రైవేటు భవనాలకు డంపు చేస్తున్నా పట్టించుకున్న నాథుడు లేదు. వేములవాడ పట్టణంలో ఇటీవల పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ, మన ఊరు –మనబడి, సమీకృత మార్కెట్లు, సుందరీకరణ వంటివి కొనసాగుతున్నాయి. వీటికి అవసరమైన ఇసుక తీసుకెళ్లడానికి వేములవాడ మూలవాగు నుంచి రెవెన్యూ అధికారులు అనుమతి ఇస్తున్నారు. కొందరు గుత్తేదారులు సొంత ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ పట్టణంలో డిసెంబరులో 25 రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు 198 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు రెవెన్యూ అధికారులు వేములవాడ శివారులోని జయవరం వైపు మూలవాగు ప్రాంతంలో అనుమతి ఇచ్చారు. పట్టణంలో జరుగుతున్న పనులకు ఏ మేరకు ఇసుక అవసరమవుతుందనేది ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారుల అంచనా మేరకు రెవెన్యూ అధికారులు అనుమతిచ్చారు. వాగు వద్ద ట్రాక్టర్లకు అనుమతి పత్రాలిచ్చే రెవెన్యూ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరించడంతో అనుమతి పొందిన ట్రాక్టర్లతో పాటు అనుమతి లేని వాహనాల ద్వారా భారీగా తరలిస్తూ గుత్తేదారులు అక్రమ రవాణాకు తెర తీస్తున్నారు. మరోవైపు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రైవేటు భవన నిర్మాణాలు కొనసాగుతున్నా ఏ ఒక్క దానికి కనీసం ట్రిప్పు ఇసుకకు కూడా అనుమతి పొందకపోవడం గమనార్హం. దీన్నిబట్టి ఏ స్థాయిలో పక్కదారి పడుతుందో ఊహించవచ్చు. రాత్రి వేళల్లోనూ కొంత మంది అక్రమార్కులు మూలవాగు నుంచి భారీగా డంపు చేస్తున్నారు. వర్షాకాలంలో పెద్ద ఎత్తున మూలవాగు ప్రవహించడంతో నాణ్యమైన ఇసుక నిల్వ అయింది. వాగులో నీటి ప్రవాహం తగ్గిపోవడంతోనే ఇసుకాసురులు అక్రమంగా తరలించడం మొదలు పెట్టారు. దీంతో రోజు రోజుకు వాగు ఖాళీ అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిఘా పెంచి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ అవసరాలకు ఇసుక తీతకు అనుమతిస్తున్నాం. అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను పక్కదారి పట్టించే వారిపై చర్యలు తీసుకుంటాం. వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు చేపడుతున్న పనులకు ఏ మేరకు అవసరమవుతుందనేది అంచనా వేసిన తరవాత అందుకనుగుణంగా అనుమతిలిస్తున్నాం.

# ఊసే లేని కొత్తపల్లి మినీ ట్యాంక్‌బండ్ పనులు

కరీంనగర్ :చెరువుకు సరికొత్త అందాలు జోడించి పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచాలని ప్రభుత్వ ప్రయత్నం నీరసించింది. అట్టహాసంగా ప్రారంభంపై అలసత్వం ప్రదర్శిస్తుండటంతో మినీ ట్యాంక్ బండ్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఏడేళ్లైనా అతీగతి లేదు. పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నా పురోగతి కనిపించడం లేదు. మిషన్ కాకతీయలో భాగంగా 'మన ఊరు మన చెరువు' పథకం కింద ప్రతి నియోజకవర్గానికి ఒక మినీ ట్యాంక్ బండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి ఊర చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. రూ.5.06 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం 12 జూన్ 2016న పనులకు శ్రీకారం చుట్టింది. ఈ పనులను దక్కించుకున్న కేఆర్ఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ టెండర్ ఒప్పందం ప్రకారం 18 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగకపోగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నీటి పారుదల శాఖ అధికారులు సదరు కన్‌స్ట్రక్షన్ కంపెనీని తొలగించి మిగిలిన పనులను మరో కంపెనీతో చేయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొత్తపల్లి మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యాయి. సుందరీకరణ పనులు చేయాల్సి ఉంది. మినీ ట్యాంక్ బండ్ కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీ పనులు చేసేందుకు రావడం



లేదు. పలుమార్లు సమాచారం అందించినా ముందుకు రాకపోవడంతో రెండు నోటీసులు జారీ చేశాం. మరో నోటీసు జారీ చేసి కాంట్రాక్టును రద్దు చేయాలని ఉన్నతాధికారులు ఆలోచనలు చేస్తున్నారు. చెరువు కట్టను విస్తరించి సైడ్‌వాల్, బండకట్టు పనులు పూర్తయినప్పటికీ బతుకమ్మ, వినాయక నిమజ్జన ఘాట్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కట్టపై పారాఫిట్ వాల్ నిర్మించి రేలింగ్ పనులు, చుట్టూ డ్రైనేజీ నిర్మించాల్సి ఉంది. కట్టకు అదనపు అందాలను జోడించేందుకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కట్టను ప్రధాన రహదారిని కలుపుతూ చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొత్తపల్లి చెరువు సరికొత్త అందాలు సమకూరాలంటే పై పనులన్నీ చేపట్టాల్సి ఉంది. కానీ ప్రస్తుతం కొన్నేళ్లుగా పనులు కొనసాగకపోవడంతో కొత్తపల్లి చెరువు బోసిపోతోంది.

# పేరుకే ఈనామ్.. దోపిడీ తథ్యం!

మహబూబాబాద్ : ఈనామ్ రాకతో మార్కెట్‌లో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనుకున్న అన్నదాతకు నిరాశే మిగిలింది. ఉమ్మడి జిల్లాలోని కేసముద్రం, మహబూబాబాద్, జనగామ, నర్సంపేట, పరకాల, వరంగల్ మార్కెట్లలో ఈనామ్ విధానం ప్రారంభించారు. ఆరేళ్లు దాటుతున్నా ఎక్కడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. చివరకు ఆన్‌లైన్ చెల్లింపులూ చేయడం లేదు.. ప్రస్తుతం రైతులు వానాకాలం పంటలు ధాన్యం, పత్తి, మొక్కజొన్న విక్రయించేందుకు మార్కెట్లకు వస్తున్నారు. ఇక్కడ కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల హవానే నడుస్తోంది. ఒక్కో మార్కెట్‌లో ఒక్కో రకంగా రైతులను దోపిడీ చేస్తున్నారు.. ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు అయితే కూలీ ఛార్జీలు తప్పితే ఒక్కపైసా రైతు ఎవరికీ చెల్లించాల్సిన అవసరం లేదు.. ఈనామ్ అమలు చేస్తున్నామని చెబుతున్న మార్కెట్లలో కేవలం టెండర్లకు మాత్రమే పరిమితం కావడంతో దోపిడీ ఎప్పటిలాగే కొనసాగుతోంది.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గతంలో కేసముద్రం, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లలో ప్రత్యక్ష పద్ధతిలో ఖరీదు నిర్వహించారు. ఎలాంటి కమీషన్ లేకుండా అదేరోజు చెల్లింపులు జరిగేవి. కొద్ది రోజులుగా కొంత మంది వ్యాపారులు చెక్కులకు బదులుగా నగదు చెల్లిస్తూ 1 శాతం కోత పెడుతున్నారు. ఈ రైతు పేరు కొసని శ్రీనాథ్. ఊరు కేసముద్రం మండలం ధన్నసరి. వారం రోజుల కిందట కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 25 బస్తాల ధాన్యం విక్ర



యించారు. ఓ ట్రేడింగ్ కంపెనీకి చెందిన వ్యాపారి క్వింటాలుకు రూ.2414 చొప్పన ఖరీదు చేశారు. సాయంత్రం తూకం పూర్తి కావడంతో మార్కెట్ కార్యాలయంలో తక్‌పట్టీ తీసుకొని ట్రేడింగ్ కంపెనీ వద్దకు వెళ్లారు. లెక్క చేసి మొత్తం డబ్బులు రూ.38,551 నుంచి రూ.458 హమాలీ ఖర్చులు పోను రూ.38,092 చెల్లించాల్సి ఉన్నట్లు తక్‌పట్టీపై రాశారు. డబ్బులు తీసుకున్న ఆ రైతు లెక్క సరిచూసుకోగా రూ.37,712 మాత్రమే ఉన్నాయి. ఇదేమిటని ప్రశ్నించగా నగదు చెల్లిస్తున్న కారణంగా 1 శాతం కోత పెట్టి ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయం బయట తెలియకూడదనే చిట్టీపై రాయలేదని చెప్పడం కొసమెరుపు.. ఇది ఒక రైతు శ్రీనాథ్ పరిస్థితి కాదు.. మార్కెట్లో నిత్యం సరకులు విక్రయిస్తున్న వందలాది రైతులది ఇదే పరిస్థితి....

# బొగ్గు బ్లాకుల వేలంతో తీవ్ర నష్టం



భూపాలపల్లి : గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో భారాస ఆధ్వర్యంలో పోరు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనవరిలో బొగ్గు బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వం వేలం వేయనుందని పేర్కొన్నారు. దీంతో సింగరేణి సంస్థ, కార్మికుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలగనుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని కోరారు. సింగరేణి రాష్ట్రానికే తలమానికంగా ఉందని.. వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం తగదని చెప్పారు. కంపెనీలో వారసత్వ ఉద్యోగాల కింద 20 వేల మంది కొత్తగా కొలువులు పొందారని తెలిపారు. వారందరికీ 30– 35 ఏళ్ల సర్వీసు ఉండనుందని, కేంద్రం నిర్ణయాలతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. భాజపాకు అనుకూలమైన వ్యక్తుల ఆస్తులను పెంచడానికే బొగ్గు బ్లాకులు వేలం వేస్తున్నారని ఆరోపించారు.

## వార్డుకో మైదానం.. ఎప్పటికో!

భూపాలపల్లి:అసౌకర్యాలతో కనిపిస్తున్న సుభాష్‌కాలనీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పురపాలక సంఘం పరిధిలో యువత, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గత ఏప్రిల్‌లో చెప్పగా..

ఇప్పటికీ పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి వార్డుకో ప్రాంగణం ఏర్పాటు చేయాల్సి ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆ పరిస్థితి లేదు. ఏదో మొక్కుబడిగా ఏర్పాటు చేసిన మూడింటిని పరిశీలిస్తే... కనీసం ఆటలు ఆడుకునేలా కనిపించడం లేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**